

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
30 జులై 2025 పేజీలు : 08 బుధవారం

## గిరిజన జీవితాల్లో..

- సర్వేపల్లిలో సత్ఫలితాలను ఇస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి ప్రయత్నాలు
- బ్రహ్మదేవంకట్ట మీద గిరిజన కాలనీని దత్తత తీసుకున్న జెమిని పామాయిల్ కంపెనీ
- దేవరదిబ్బ గిరిజన కాలనీని సెంబ్ కార్ప్ కంపెనీకి అప్పగించేందుకు సన్నాహాలు
- మిగిలిన కంపెనీలతోనూ సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
- 'సుపరిపాలనలో తొలిఅడుగు'లో భాగంగా ముత్తుకూరు మండలం బ్రహ్మదేవం పంచాయతీలో పర్యటన
- జెమిని కంపెనీ ప్రతినిధులతో కలిసి గిరిజనుల ఇళ్ల పరిశీలన

# పీ4 వెలుగులు





**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :**


పరిశ్రమల సహకారంతో గిరిజన కాలనీలను అభివృద్ధి చేస్తామని, ఇప్పటికే కొన్ని ప్రాజెక్టులు దత్తత తీసుకోగా.. మరికొన్ని కంపెనీలు ముందుకు వస్తున్నట్లు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన బ్రహ్మదేవి గ్రామపంచాయతీ వరకవి పూడి రోడ్డు సెంటర్ బ్రహ్మదేవి విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న కట్ట మీద గిరిజన కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. స్థానిక అధికార పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ ఈ కార్యక్రమానికి సారథ్యం వహించారు. మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, సాగు నీటి సంఘం అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, యూనిట్ ఇన్చార్జి దయాకర్ రెడ్డి, కో ఇన్చార్జి లక్ష్మీప్రసాద్, మాజీ ఎంపీపీదీనయ్య, నాయకులు బొబ్బేపల్లి అంకయ్య, దాసరి శ్రీనివాసులు, సతీష్, మైనార్టీ అధ్యక్షులు షేక్ ఆలి ముత్తు, ప్రభుత్వ అధికారులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజన కాలనీలో ఎమ్మెల్యే సోమిరెడ్డి ఇంటింటికి వెళ్లి సుపరిపాలన గురించి తెలియజేసి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేవరదిబ్బ గిరిజన కాలనీని సెంబ్ కార్ప్ కంపెనీకి అప్పగించేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. గిరిజనుల జీవితాలను బాగు చేసేందుకు ముందుకొస్తున్న కంపెనీలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జెమిని ఫ్యాక్టరీ ప్రతినిధులతో కలసి గిరిజన కుటుంబాల సమస్యలు అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గిరిజనుల ఇళ్ల నిర్మాణానికి అదనపు నిధులు కేటాయించి నిర్మాణ పనులు వేగవంతంగా జరిగే విధంగా

-మిగతా 2లో



# ఆర్థిక లోటున్నా.. అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**కావలిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి కొల్లు రవీంద్ర, కావలి ఎమ్మెల్యే కావ్య**



**కావలి, మేజర్‌న్యూస్ :**

కావలి పట్టణ రూరల్ మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర గనులు భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, కావలి ఎమ్మెల్యే కావ్యతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 16 వేల కోట్ల రూపాయల ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకుని వెళుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం కావలి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. తుమ్మల పెంట పంచాయతీలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందజేశారు. ప్రభుత్వ పథకాలను వివరించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తుమ్మపెంటలోని పట్టపుపాలెం

-మిగతా 2లో

# ఎక్సైజ్ కేసులో కాకాణికి బెయిల్

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :**



పొదలకూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విరువూరు గ్రామ సమీపంలోని బియ్యం మిల్లులో మద్యం నిలువలు దొరికాయని నమోదైన కేసులో 9వ నిందితుడైన కాకాణి గోవర్ధన్ రెడ్డికి బెయిల్ మంజూరు చేస్తూ గూడూరు అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ స్టేట్ బీవీ సులోచన రాణి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రూ.లక్ష విలువ గల ఇద్దరు పూచీదారులతో నిందితుడు కాకాణిని విడుదల చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎక్సైజ్ పోలీసుల విచారణకు సహకరించాలని కోర్టు నిబంధన విధించింది. వివరాలు ఇలా ఉన్నాయి. 2024 ఏప్రిల్ 24 పొదలకూరు మండలం విరువూరు సమీపంలోని రైస్ మిల్లులో మద్యం బాటిల్ నిల్వలు ఉన్నా యని ఎక్సైజ్ టాస్క్ పోలీసులు దాడి చేసి కేసు నమోదు చేశారు. ఈ కేసులో 9వ నిందితుడు కాకాణి గోవర్ధన్ రెడ్డిని 14న అరెస్టు చేసి గూడూరు కోర్టులో హాజరు పరిచారు. ఈనెల 28 వరకు కాకాణిని జుడిషియల్ రిమాండ్‌కు తరలించాలని న్యాయమూర్తి ఆదేశించారు. కాగా ఇరుపక్షాల వాదనలను విని న్యాయమూర్తి బెయిల్ మంజూరు చేశారు.

# బదిలీపై వెళ్లిన డాక్టర్ వెంకటేశ్వర్లుకు సన్మానం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ప్రసూతి, చిన్న పిల్లల విభాగం నందు సేవలందిస్తూ బదిలీపై ఇసుకపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వెళ్లిన డాక్టర్ వై.వెంకటేశ్వర్లు చాలా గొప్పగా సేవలు అందించడం జరిగిందని, వారి సేవలు అభినందనీయమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నిశాంత్ కొనియాడారు. బదిలీపై వెళ్లిన డాక్టర్ వెంకటేశ్వర్లుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన రమేష్, ఉషాలను తోటి వైద్య సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు మాట్లాడుతూ 6 సంవత్సరాలుగా మెడికల్ ఆఫీసర్‌గా అనేక మంది రోగులకు సేవలు అందించడంతో పాటు వేలాదిగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు (ట్యుబెక్టమీ, వేసక్టమీ) నిర్వహించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామీణ, పట్టణ పేద ప్రజలకు ఆపరేషన్కు ఒక్క రూపాయి ఖర్చు కాకుండా ఎంతో గొప్పగా చూసుకుంటూ, రాష్ట్ర, జిల్లాస్థాయిలో అత్యధిక కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించినందుకు గాను ఎన్నో అవార్డులును పొంది బదిలీపై ఇసుక పాలెం పీహెచ్సీకి వెళ్లిన డాక్టర్ వై వెంకటేశ్వర్లు మెడికల్ ఆఫీసర్ గారిని ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు ఘనంగా సత్కరించారు.

కార్యక్రమంలో పీపీ యూనిట్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ శేషమ్మ, డాక్టర్ శ్రీరామ్ కుమార్, ఏపీ హంస జిల్లా గౌరవ సలహాదారులు పరిమళ, జిల్లా నాయకులు మజారుల్లా, గౌస్ బాషా, సుధాకర్ రెడ్డి, ఉషా, సుకన్య, మంజరి లక్ష్మీకాంతమ్మ, పీపీ యూనిట్ సిబ్బంది రమేష్, పద్మావతి పాల్గొన్నారు.

## గిరిజనుల జీవితాల్లో పీ4 వెలుగులు




***(మొదటి పేజీ తరువాయి)***

చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గిరిజనుల ఇళ్లను రూ.2.50 లక్షల చొప్పున నిధులతో నాణ్యతగా నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేశారు.గిరిజన కాలనీని జెమినీ పామాయిల్ కంపెనీ దత్తత తీసుకుందని ప్రకటించేందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. పీ4 కార్యక్రమంలో భాగంగా గిరిజనుల కాలనీలను దత్తత తీసుకోవాలని పరిశ్రమల ప్రతినిధులను త్వరగా వారుసానుకూలంగా స్పందించినట్లు తెలియజేశారు. పిల్లల భద్రత దృష్ట్యా ప్రస్తుతం గిరిజనుల నివాసం ఉంటున్న ప్రాంతంలోనే స్కూలును తాత్కాలికంగా ఇక్కడ నిర్వహించే విధంగా చర్యలు చూసుకుందామని శాసనసభ్యులు సోమిరెడ్డి పేర్కొన్నారు. కొత్త కాలనీ నిర్మాణం పూర్తయిన తర్వాత పాఠశాలను అక్కడికి తరలిస్తామన్నారు. కాలనీతో పాటు స్కూలులో అన్ని వసతులు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారు. గిరిజన బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపేందుకు జెమినీ కంపెనీ తనవంతు సహకరిస్తుందని అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం తల్లికి వందనం వంటి అద్భుతమైన పథకాలు అమలు చేస్తున్నా ఆధార్, రేషన్ కార్డులు లేక గిరిజనులు సద్వినియోగం చేసుకోలేక పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వేపల్లి నియోజకవర్గంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి 2300 కుటుంబాలకు ఆధార్ కార్డులు ఇప్పించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గిరిజనులకు ఆధార్, రేషన్ కార్డులు ఇప్పించడంతో పాటు ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులు, సచివాలయ ఉద్యోగులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మునుకూరు రవికుమార్ రెడ్డి, రాగాల శివకృష్ణ, వై కోదండ రామయ్య, శ్రీనివాస్ యాదవ్, షేక్ అబ్దుల్ షఫీ ఉల్లా, దండు శ్రీనివాసులు తిన్నెలపూడి సిద్దు, నాగమణి,డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని, పంచాయతీ కార్యదర్శి లెనిన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక లోటున్నా.. అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

***(మొదటి పేజీ తరువాయి)***

వద్ద 42.6 లక్షల రూపాయల వ్యయంతో అంతర్గత సిసి రోడ్లకు శంకుస్థాపన, తుమ్మలపెంట పల్లిపాలెం వద్ద 44 లక్షల రూపాయల వ్యయంతో జల జీవన్ మిషన్ కింద త్రాగునీటి వసతికి మరియు 27.4 లక్షల ఎంతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన అదేవిధంగా ఓట్టూరు వద్ద 25 లక్షలు వేయంతో సిసి రోడ్లు నిర్మాణం 55 లక్షలు వ్యయంతో రక్షిత మంచినీటి పథకం శంకుస్థాపనలు శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర మరియు స్థానిక శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి లతో కలిసి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన పలు హామీలలో 95 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే పింఛన్లను పెంచి అరియర్స్ తో పాటు కలిపి ఒకేసారి పింఛను దారులకు చెల్లించడం జరిగిందన్నారు. నేడు రాష్ట్రంలో 64 లక్షల మంది పింఛన్దారులు ఉన్నారన్నారు. నెలకు 4000 రూపాయలు పింఛను ఇచ్చే రాష్ట్రం ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. తల్లికి వందనం కింద కుటుంబంలోని చదువుతున్న పిల్లలందరికీ ఇంటర్మీడియట్ వరకు 13 వేల రూపాయలు వంతున చెల్లించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని ఆడబిడ్డలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రైతులను ఆదుకునే విధంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమం కింద సంవత్సరానికి 20,000 వంతున మూడు విడతలుగా చెల్లించడం జరుగుతుందన్నారు. ఇచ్చిన హామీలలో భాగంగా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మత్స్యకారులను ఆదుకునే విధంగా వేట నిషేధం సమయంలో సంవత్సరానికి 20 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది అని వివరించారు. శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యలు తెలిసిన వ్యక్తి మంత్రి కొల్లు రవీంద్రా



అని కొనియాడారు. తమ ప్రభుత్వ హయాంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయడంతో పాటు అత్యధిక నిధులతో సిసి రోడ్లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అవసరం మేర అంగన్వాడి కేంద్రాలు తీసుకు రావడం జరిగిందన్నారు. గ్రామీణ సమస్యలు తెలుసుకునేందుకే ఈరోజు మంత్రితోపాటు రావడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం కాపుల అభ్యున్నతికి మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారుస్థానిక కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయా లేదా తెలుసుకొని పథకాలు అందని వారికి అందే విధంగా చేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఒట్టూరు అంటే తనకు ప్రత్యేక అభిమానం అని ఆయన అన్నారు. ఈరోజు సీసీ రోడ్డుతో పాటు మంచినీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రానున్న రోజులలో డ్రైనేజీలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా స్మశాన వాటికకు వెళ్లే రోడ్లను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అలేఖ్య, బీద గిరిధర్, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, ఆప్కాబ్ మాజీ చైర్మన్ పాల్ శెట్టి, పాల్గొన్నారు.

## జగన్ పర్యటన విజయవంతం చేయండి..

### మండల వైయస్సార్ అధ్యక్షులు బిజీ వేముల పిచ్చిరెడ్డి

అనంతసాగరం, మేజర్‌న్యూస్ : ఈనెల 31వ తేదీ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెల్లూరులో మాజీ మంత్రి మిలాఖత్‌కు రానున్న నేపథ్యంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు విజయవంతం చేయాలని అనంతసాగరం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిజీ వేముల పిచ్చిరెడ్డి మంగళవారం తెలిపారు. 31వ తేదీ 10 గంటలకు జగన్మోహన్ రెడ్డి రానున్నట్లు ఆయన తెలిపారు.

## సోమశిల బ్యాంక్ మేనేజర్ బదిలీతో ప్రజలు అవస్థలు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలంలోని సోమశిల గ్రామంలో స్టేట్ బ్యాంక్ మేనేజర్ నిర్వహిస్తూ బదిలీపై వెళ్లారు. మేనేజర్ స్థానంలో కొత్త మేనేజర్ నియమించకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. అనంతసాగరం మండలంలో స్టేట్ బ్యాంకు ఒకటి ఉన్నది. మండల పరిధిలోని చుట్టుపక్కన గ్రామ ప్రజలు, ఉద్యోగస్తులు, పెన్షనర్స్, రైతులు బ్యాంకు పని మీద క్రాప్ లోన్స్, పర్సనల్ లోన్స్, గోల్డ్ లోన్ ఇతర విషయాల వచ్చిన ప్రజలు మేనేజర్ లేక వెనక్కు వెళ్ళిపోతున్నారు. దీనిపై ఆత్మకూరు తాలూకా ఎన్జీవోస్ కార్యదర్శి బల్లి చంద్రశేఖర్ రీజినల్ మేనేజర్‌తో ఫోన్లో మాట్లాడగా ఈ బ్రాంచి మేనేజర్ కేటాయించిన అనారోగ్య కారణాల చేత సెలవులో ఉన్నారని వివరణ ఇచ్చారు. ప్రజలు ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని తాత్కాలిక మేనేజర్ ను

## ఎస్టీ విద్యార్థులను సాగరం ఉన్నత పాఠశాలలో చేర్చిన ఎంఈఓ 2

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరంలోని మంగళవారం ఎంఈఓ 2 ఎస్టీ కాలనీలో బడి మానేసిన విద్యార్థుల కోసం ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సాగరంలోని ఉన్నత పాఠశాలలో ఎస్టీ ముగ్గురు విద్యార్థులను చేర్పించారు. బుధవారం మరో పది మంది ఎస్టీ విద్యార్థులను ఉన్నత పాఠశాలలో చేర్పించినట్లు ఎంఈఓటు కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఎస్టీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా డ్రైవ్ నిర్వహించి ఉన్నత పాఠశాలలో చేర్పించడం పట్ల మండల ప్రజలు, ఎంఈఓ2 కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అభినందించారు.

## జాబ్‌మేళా నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోఆంధ్ర ఇంజనీరింగ్ కాలేజీలో ఆగస్టు ఒకటి, రెండవ తేదీలలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాను అనంతసాగరం మండలంలోని యువత సద్వినియోగం చేసుకోవాలని అనంతసాగరం మండల ప్రజా అభివృద్ధి అధికారి ఐజాక్ ప్రవీణ్ మంగళవారం తెలిపారు. 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన నిరుద్యోగులు టెన్త్ క్లాస్ పాస్ నుండి డిగ్రీ, పాలిటెక్నిక్ పాలిటెక్నిక్, బీటెక్ ఇతర కోర్సులు పూర్తి చేసిన యువతీ యువకులు క్రింది లింక్‌ను ఓపెన్ చేసి వివరాలు నమోదు చేయవచ్చును. సచివాలయంలో సంప్రదించి అప్లై చేసుకొనవచ్చని తెలిపారు. ఆగస్టు1, 2వ తేదీలలో నేరుగా ఇంటర్వ్యూకు తగిన ధ్రువపత్రములతో హాజరు కావచ్చును. గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించి 70 నుంచి 80 వరకు వివిధ కంపెనీల బాధ్యులను పిలిపించి 3500 నుండి 4 వేల వరకు వివిధ స్థాయి ఉద్యోగాలలో అవకాశం కల్పించినట్లు తెలిపారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి



**కావలి, మేజర్‌న్యూస్:** కావలి పట్టణంలో పాత ఊరికి చెందిన చాలా రంగారెడ్డి పుల్లారెడ్డి నగర్‌లోని శ్రీనిధి పేరడైజ్ పుల్లారెడ్డి నగర్‌లో తను నూతనంగా నిర్మించుకున్న గృహానికి కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని ఆహ్వానించారు. ఆహ్వానం మేరకు మంగళవారం వారి గృహానికి హాజరయ్యారు. అక్కడ జరుగుతున్న సత్యనారాయణస్వామి వ్రతం కార్యక్రమానికి హాజరై వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# మహాప్రభో.. రోడ్డు వేయండి !

## పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్న ఆర్అండ్‌బి అధికారులు



**కలువాయి, మేజర్‌న్యూస్ :** కలువాయి మండలం వెంకటరెడ్డి పల్లి జంక్షన్ వద్ద ప్రధాన రహదారిపై ఏర్పడిన పెద్ద గుంట వాహనాల నిత్యం రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఒక వాహనం జెసిబిల సాయంతో బయటకు తీస్తే మరొక వాహనం అధికలోడుతో వచ్చే వాహనాలు ఈ ప్రాంతంలో ఇరుక్కుపోతున్నాయి. ఒకటి కాదు రెండు కాదు గత వారం రోజుల నుంచి వాహనాలు ప్రధాన రహదారిపై గుంతలో ఇరుక్కుపోతున్న ఆర్ అండ్ బి అధికారులు మాత్రం ఇటువైపు తొంగి చూడడం లేదు. కనీసం తాత్కాలిక మరమ్మత్తులు కూడా చేసే పరిస్థితి కనబడడం లేదు. గొప్పలు చెప్పుకుంటున్న పచ్చనేతల సైతం ప్రజా ప్రతినిధులు ఈ దారి ఉన్ననే వెళుతున్నా పటీపట్టినట్లు వ్యవహరిస్తున్నారు. నేషనల్ హైవే కి దగ్గరగా ఉండడంతో నిత్యం వేలాది వాహనాలు ఈ మార్గం గుండానే ప్రయాణించాల్సిన వాటి పరిస్థితి . వాహనదారులు ఈ మార్గం గుండా వెళ్లాలంటే భయాందోళన గురవుతున్నారు. వర్షపు జల్లు పడిన ఈ కొంత నిండిపోవడంతో ఎవరికి కనపడకుండా వాహన చోటుకులు సైతం ఈ గుంతలో వచ్చి పడిన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కలువాయి నుంచి సోమశిల వెళ్లే రహదారి వెంటనే పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# మాదకద్రవ్యాల వాడకంపై విద్యార్థులకు అవగాహన



**కావలి, మేజర్‌న్యూస్ :** మా దగ్గర ద్రవ్యాలు విద్యార్థులు, ఇతరులు వాడకం వల్ల సమాజంలో కలిగే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి కావలి రూరల్ సిఐ జి.రాజేశ్వరరావు పట్టణంలోని ముసునూరులోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు తగిన సూచనలు సలహాలు చేశారు. ఎలాంటి పదార్థాలు మాదకద్రవ్యాల కిందకి వస్తాయి. వాటికి విద్యార్థులు ఏ విధంగా ఆకర్షితులు అవుతారు అనే అంశాల గురించి క్షుణ్ణంగా వివరించారు. యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు తెలియజేశారు. చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఒక వ్యక్తి మత్తుకి కి అలవాటు పడితే మాన్పించడం చాలా కష్టమని మత్తుమందు వాడకం వల్ల ఆ వ్యక్తి మత్తులో ఏం చేస్తాడో తనకే తెలియదని, మత్తులో నిద్రిస్తాడని, క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలియజేశారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మత్తు మందులు వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసిన పోలీసులకు సమాచారం అందించాలని అప్పుడు మాత్రమే మాదకద్రవ్యాల రహిత సమాజం సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోధన విద్యార్థులలోని అంతర్గత నైపుణ్యాలను వెలికితీసే విధంగా ఉండాలి



**ఉదయగిరి మేజర్‌న్యూస్ :** భోదనతో విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యలను వెలికి తీయాలని ఎంఈఓ 2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తరగతిగదులలో విద్యార్థుల గణిత విషయ సామర్థ్యాలను పరిశీలిస్తూ బోధన విద్యార్థులలో ఉల్లాసం ఆసక్తి రేకెత్తేవిధంగా ఉండాలని మరియు బోధన ద్వారా విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న సామర్థ్యాలను నైపుణ్యాలను వెలిగి తీసే విధంగా ఉండాలని తెలియజేశారు. గణిత విషయంలో పెంచడంలో మరియు భాగించడంలో అసాధారణ ప్రతిభ చూపుతున్న ఏడవ తరగతి విద్యార్థి షేక్ రెహాన్ ను అభినందించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు తిరుమల నగర్‌లో వేంచేసి ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణమాస మంగళవారాన్ని పురస్కరించుకుని ఆలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమాలలో ప్రముఖ విద్యాసంస్థల డైరెక్టర్ మద్దూరు గోపాల్ రెడ్డి, ఆర్యవైశ్య ప్రముఖులు కొండా ప్రసాద్‌లు పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు తిరుమల చార్యులు శాలువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి అవసరమైన పలు అంశాలను ఆలయ అర్చకులు వీరి దృష్టికి తీసుకువచ్చారు. ఆలయ అభివృద్ధికి తమవంతు సహకారాలను అందిస్తామని తెలిపారు.

## కావలి ఆఫీసర్ క్లబ్ సెక్రటరీగా పసుపులేటి శ్రీనివాసులు



**కావలి, మేజర్‌న్యూస్:** కావలి ఆఫీసర్ క్లబ్‌లో జరిగిన ఎన్నికల్లో సెక్రెటరీగా నూతనంగా పసుపులేటి శ్రీనివాసులు ఎన్నికయ్యారు. అనంతరం శ్రీనివాసులు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి గృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



**పొదలకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని అమ్మవారి పాలెం ప్రాథమిక పాఠశాల (ఎస్సీ)లో చదువుతున్న పేద విద్యార్థులకు అమ్మ మహిళా సేవా సమాజ్ సంస్థ వారు నోటు పుస్తకాలు, పెన్ను, పెన్సిల్, పలకలు లాంటి విద్యోపకారణాలను మంగళ వారం మండల విద్యాధికారి రేణుక చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రేణుక, స్థానిక టిడిపి నాయకులు గిరినాయుడు మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డురాకూడదని, విద్యార్థులకు ప్రభుత్వం, ఇలాంటి స్వచ్ఛంద సేవా సంస్థలు అన్ని రకాలుగా సేవలు అందిస్తున్నాయని వీటిని సక్రమంగా ఉపయోగించుకుని బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. అలాగే అమ్మ మహిళా సేవ సమాజ్ సంస్థ వారు చేస్తున్నటు వంటి సేవలను అభినందించారు. కార్యక్రమంలో అమ్మవారి పాలెం హైస్కూల్ విద్యా కమిటీ ఛైర్మన్ సురేష్ నాయుడు, పెంచల కృష్ణయ్య, హైస్కూల్ హెచ్‌ఎం జులేఖా, ఏపీటీఎఫ్ స్టేట్ మెంబర్ సునీల్, పాఠశాల హెచ్‌ఎం నౌరాజ్, అమ్మ సంస్థ ప్రెసిడెంట్ ఉమ పాల్గొన్నారు.

## స్వర్గస్తులైన మాజీ ఎమ్మెల్సీ సతీమణి

### నేడు వారి స్వగృహంలో అంత్యక్రియలు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** మాజీ శాసన మండల సభ్యులు బూదాటి రాధయ్య సతీమణి శాామ్రాజ్యం మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పద్మశాలి సంఘ ప్రతినిధులు శ్రద్ధాంజలి ఘటించారు. వారి అంత్యక్రియలు బుధవారం ఉదయం 10 గంటలకు వేదయపాలెంలోని వెంకటరెడ్డి నగర్‌లో గల వారి స్వగృహంలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## రోడ్డు పనులను పరిశీలించిన కమిషనర్



**కావలి, మేజర్‌న్యూస్:** కావలి పట్టణంలో ఎనిమిదో వార్డ్ చింతం వారి వీధి లో జరుగుతున్న రోడ్డు పనులను డ్రైనేజీ కాలువలను మంగళవారం పరిశీలించారు. అనంతరం నవోదయ, శుభోదయ మార్కెట్లో వెనకాల వైపు ఉన్న డ్రైనేజీ ఆక్రమణ గురైంది. పరిశీలించి అక్కడ ఉన్నవారికి ఏ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు. కార్యక్రమంలో వార్డు టిడిపి నాయకులు పాల్గొన్నారు.




## సీజనల్ వ్యాధులపై అవగాహన

**నెల్లూరు, మేజర్ న్యూస్ :** డెంగ్యూ మాసోత్సవాలలో భాగంగా సీజనల్ వ్యాధులపై మంగళవారం కపాడిపాలెం పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధి లోని సుబేదారుపేట సచివాలయంలోని పి ఎమ్ ఆర్ హైస్కూల్లో నెల్లూరు సహాయ మలేరియా అధికారి వి .నాగార్జున రావు పాల్గొని కీటక జనిత వ్యాధులు, సీజనల్ వ్యాధులపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రై డే డ్రై డే అవశ్యకత, దోమలు లోని రకాలు వాటి ద్వారా వచ్చే వ్యాధులు వాటి నివారణ మార్గాలు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వర్షాలు పడినపుడు నీటి నిల్వలు ఎక్కువగా వృద్ధి పొందుట తద్వారా దోమల వృద్ధి చెంది డెంగ్యూ మలేరియా జ్వరాలు ప్రబలే అవకాశం ఉంటుంది అని తెలియజేశారు. డెంగ్యూ, చికెన్ గునియా వ్యాధుల లక్షణాల గురించి నివారణ మార్గాల గురించి సిబ్బందికి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు, సిబ్బందితో వేపాకు పొగ దోమలకు సెగ, చిన్న దోమలు పెద్ద జబ్బులు, దోమతెరలు వాడండి దోమ కాటన్ నివారించండి అంటూ డెంగ్యూ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయురాలు పి.హైమావతి, ఇతర ఉపాధ్యాయులు , ఎస్ యు ఓ యు ఎల్ బి నెల్లూరు ఇ. శ్యాంసన్ బాబు ఆరోగ్య సహాయకుడు ఎస్ కె సుభాన్ భాష , ఏఎన్ఎం ఐ.ప్రతిమారాణి, ఆశలు తదితరులు పాల్గొన్నారు.


### మత్తు పదార్థాల అనర్థాల పై
## అవగాహన కార్యక్రమం



**వింజమూరు మేజర్ న్యూస్ :** వింజమూరులోని శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల యందు స్థానిక పోలీస్ హౌస్ ఆఫీసర్ వీర ప్రతాప్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ప్రిన్సిపాల్ బి జయంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలను అలవాటు చేసుకోవడంతో చిన్నతనంలోనే తన జీవితాలను నాశనం చేసుకోవాల్సి వస్తుందని తెలిపారు ప్రస్తుతం గంజాయి పాన్ పరాగ్ గుట్కా తదితర పొగాకు ఉత్పత్తులను వినియోగిస్తూ తమ జీవితాలను పణంగా పెట్టవలసి వస్తుందని తెలిపారు సాధ్యమైనంత మేర సాత్విక పదార్థాలను తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు అదేవిధంగా బాలికల పట్ల ఏ విధంగా వ్యవహరించాలో తెలిపారు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనగా బాలికలను ఎక్కడ తాకాలో ఎక్కడ తాగకూడదు అనే విషయాలను స్పష్టంగా తెలియజేశారు బాలికలు కూడా తమ సంరక్షణను దృష్టిలో ఉంచుకొని వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు విచ్చలవిడి తనం పనికిరాదన్నారు పాఠశాలలకు కానీ కళాశాలలకు కానీ వచ్చే బాలికలు కేవలం విద్య పైనే దృష్టిని కేంద్రీకరించి ఇతర ఆలోచనలకు తన మనసులో చోటు ఇవ్వకుండా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ప్రస్తుత ఆకర్షణ వాతావరణానికి అలవాటు పడి తమ జీవితాలను బలి చేసుకోవద్దన్నారు మత్తు పదార్థాలు సేవించడం వలన ఇబ్బందుల గురికావాల్సి వస్తుందని తెలిపారు అలాగే కళాశాలలో ర్యాగింగ్ చేయడం గాని ర్యాగింగ్ ను ప్రోత్సహించడం కానీ నేరమని తెలిపారు ఆ విధంగా నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించినట్లయితే చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అలాగే విద్యార్థులు వాహనాలను ఉపయోగించేటప్పుడు రోడ్డు నియమాలను పాటిస్తూ ప్రమాదాల గురి కాకుండా ఉండాలన్నారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి తమ ప్రాణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండాలన్నారు మనం చేసే నిర్లక్ష్యం వలన ఎదుటివారి ప్రాణాలు కూడా పోయే అవకాశం ఉంటుందన్నారు ఇలాంటి సూచనలు పాటిస్తూ విద్యార్థినీ విద్యార్థులు కలిసిమెలిసి సోదరీ సోదరుల వలె తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించి తమ జీవితాలను ఉత్తమమైనటు పద్ధతిలో ఉండే విధంగా మలుచుకోవలసిన అవసరం ఉందన్నారు కావున విద్యార్థులు ఇప్పటినుండే మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా స్వచ్ఛమైన జీవితాన్ని గడుపుతూ తమ జీవితాలను బంగారుమయం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కళాశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

### హౌసింగ్ ఎండి కార్యాలయం ద్వారా దుర్వినియోగమైన
## వందల కోట్ల రూపాయలకు బాధ్యులు ఎవరో తేల్చాలి!

**రాష్ట్ర హోం శాఖకు బిజెపి నేత మిడతల రమేష్ విజ్ఞప్తి**



**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్ :** పేదలందరికీ ఇళ్లు పి ఎం ఏ వై గృహాల నిర్మాణం హౌసింగ్ కార్పొరేషన్ చేపట్టి ఉంది. 7.57,892 గృహాలు పూర్తిగా నిర్మించినట్లు 8.55.122 గృహాలు వివిధ స్థాయిలలో నిర్మాణాల్లో ఉన్నాయని తాజా గణాంకాలు చెబుతున్నాయి. ఆప్షన్ త్రీ లో కాంట్రాక్టర్లు(పెద్ద మేస్త్రులు) 3.47.226 గృహాలు నిర్మిస్తున్నారు. ఆప్షన్ త్రీ లో 98.869 గృహాలు పూర్తయినట్లు కాంట్రాక్టర్లకు ఫైనల్ బిల్లుల పేమెంట్లు చెల్లించారు. పూర్తయిన ఈ గృహాలలో 98 వేల గృహాలు కిటికీలు తలుపులు ద్వారా బంధరాలు లెట్రిన్ షీట్స్ ఎలక్ట్రికల్ సామాగ్రి ఏవి లేకుండా అసంపూర్ణంగా ఉన్న గృహాలకు ఫైనల్ బిల్లులు చెల్లించారు. ఈ గృహాలు లబ్ధిదారుల గృహప్రవేశాల వినియోగంలోకి రావు. పునాదుల స్థాయిలో (బిబిఎల్ )91555 గృహాలు నిర్మాణాలు ఉన్నాయి. వీటిల్లో 80 వేల గృహాలకు స్టీలు సిమెంట్ మెటీరియల్ ఇచ్చారు. ఆ పనులు ప్రారంభం కాలేదు. స్టీలు సిమెంటు మెటీరియల్స్ ఏవి కొనుగోలు చేయకూడదని కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ...

**ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి కార్యాలయంలో ముగ్గురు వ్యక్తుల నిర్ణయాలతో**

- ఒక లక్ష 96,000 టన్నుల స్టీలు హౌసింగ్ కార్పొరేషన్ కొనుగోలు చేస్తే.... బహిరంగ మార్కెట్ ధర కంటే టన్నుకు పదివేల చొప్పున 196 కోట్లు అదనపు చెల్లింపులు కు బాధ్యులను తేల్చాలి.
- ఇసుక ఉచిత పథకమని 2021 లోనే జీవో జారీ ఇసుకకు ఇతర మెటీరియల్స్ పేరుతో 13 31 కోట్ల రూపాయలు చెల్లింపులు పై బాధ్యులను గుర్తించాలి.
- పూర్తయిన గృహాలకు రంగులు వేయకుండానే వేసినట్లు వర్లి యాడ్స్ కి 97 కోట్ల రూపాయలు చెల్లించిన బాధ్యులను గుర్తించాలి.
- లబ్ధిదారులు.. కాంట్రాక్టర్లు అడగకపోయినా 189 కోట్ల రూపాయలు అడ్వాన్స్ పేమెంట్ లని చెల్లింపులు చేశారు. అడ్వాన్స్ పేమెంట్ ఏ ఉద్దేశ్యంతో చెల్లించారో గాని ఈ పేమెంట్స్ పొందినవారీ గృహాల నిర్మాణాలలో పురోగతి లేదు.
- పునాదుల స్థాయిలో 3.39.124 ఇల్లు ఉన్నాయి. రెండు సంవత్సరాలకు మునుపే లక్ష అరవై వేల గృహాలకు స్టీలు సిమెంటు మెటీరియల్ అడ్వాన్స్ పేమెంట్ లు ఇచ్చారు. ఆ లక్ష అరవై వేల గృహాలు పునాదుల స్థాయికి పరిమితమై ఉన్నాయి.
- కూటమి ప్రభుత్వం నిర్ణయంతో బీసీ ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు అదనపు సౌకర్యాల కోసం 3600 కోట్లు కేటాయించింది. ఎండి కార్యాలయం నుండి 3600 కోట్ల రూపాయలు లబ్ధిదారుల అకౌంట్లకు మళ్లించినట్లు చూపుతు న్నారు. ఏ ఒక్క బీసీ ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులు ప్రభుత్వ సాయంతో వచ్చిన డబ్బులతో గృహ నిర్మాణాలలో పురోగతి చేపట్టలేదు. కూటమి ప్రభుత్వ ఆశయం పక్కదారి పట్టింది. లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం 14.432 కోట్లు. రాష్ట్ర ప్రభుత్వం 826 కోట్లు నగదు రూపంలో చెల్లించింది. ఈ నగదు లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్లో జమ అయిన ఒక నిమిషానికి కాంట్రాక్టర్ ల అకౌంట్లోకి మళ్లించేటట్లు హెచ్ డి ఎఫ్‌సి బ్యాంకుతో ఎండి కార్యాలయం ఒప్పందం చేసుకుంది. లబ్ధిదారుల ప్రమేయం గాని... కాంట్రాక్టర్లు అగ్రిమెంట్ గాని... నాణ్యమైన గృహ నిర్మాణాలకు షరతులు గానీ ఏవి లేకపోవడంతో యదేచ్ఛగా నిధులు పక్కదారి పట్టాయి .

క్షేత్రస్థాయిలో నాసిరకంగా గృహ నిర్మాణాలు జరుగుతున్నాయి. వేల కోట్ల దుర్వినియోగం అవుతున్నాయి. భారీ కుంభకోణం జరుగుతుంటే రాష్ట్రంలో మ్యాజిస్టేరియల్ పవర్ కలిగిన అధికారులు కానీ. చట్టపరమైన చర్యలు తీసుకునే పోలీసులు గాని. ప్రభుత్వ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీలు గానీ ఎవరూ బాధ్యత తీసుకోవడం లేదు. అందువలన పేదలందరికీ ఇల్లు పేదల కలగానే మిగిలిపోతుంది. రాష్ట్ర హోంశాఖ సుమోటోగా విచారణ చేపట్టాలని బిజెపి నేత మిడతలు రమేష్ విజ్ఞప్తి చేశారు

## కలిగిరి మోడల్ స్కూల్, బెస్ట్ పీఎం శ్రీ పాఠశాలగా ఎంపిక..!






**పియంశ్రీ పాఠశాల శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!**

**కలిగిరి/ వింజమూరు మేజర్ న్యూస్ :** కలిగిరి మండల కేంద్రంలోని మోడల్ హైస్కూల్ బెస్ట్ పి యం శ్రీ పాఠశాలగా ఎంపిక చేశారు. ఇప్పటివరకు ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పించి, జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన మోడల్ స్కూల్ ను బెస్ట్ పి ఎం శ్రీ స్కూల్ కింద మార్చడం పట్ల, హర్షం వ్యక్తం చేస్తూ, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మంగళవారం కలిగిరి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ముందుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి విద్యార్థులు అధ్యాపకులు ఘన స్వాగతం పలికా రు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, పీఎం శ్రీ పాఠశాలలో అంటే ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకంలో భాగంగా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఈ పథకం కింద ఏర్పాటు చేసిన పాఠశాలలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలు, కేంద్రీయ విద్యాలయ సంఘటన మరియు నవోదయ విద్యాలయ సమితి పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా 14,500 స్కూల్ లను ఏర్పాటు చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి 623 పాఠశాలలో ఎంపిక అయ్యాయి అన్నారు. ఈ పాఠశాలల లక్ష్యం నాణ్యమైన విద్యను అందించడం మరియు వారిలో అభివృద్ధిని పెంపొందించడం, నూతన జాతీయ విద్యా విధానం అందించడం, అన్ని వనరులను సమకూర్చడం, సురక్షితమైన మరియు ఉత్తేజపరిచే అభ్యాస వాతావరణాన్ని కలిగించడం వీటి లక్ష్యమన్నారు. నియోజకవర్గంలో మొత్తం నాలుగు మోడల్ స్కూల్ ఉండగా కలిగిరి మోడల్ స్కూల్ బెస్ట్ పి ఎం శ్రీ పాఠశాలగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఇందుకు కృషి చేసిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, రావుల కొల్లు సర్పంచ్ పీవీ నాయుడు, కాకి ప్రసాద్, మధు మోహన్ రెడ్డి, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## డీసీపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలోని డీసీపల్లి గ్రామంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మంగళవారం ఉదయగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మీ మాధవి హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ యూరియా వాడకాన్ని తగ్గించాలి అని రైతులకు సూచించారు. యూరియా అధికంగా వాడడం వల్ల పొలంలో సేంద్రీయ కర్బనం తగ్గి మట్టి ద్వారా మనకి పోషకాలను అందించే సూక్ష్మజీవులు అంతరించిపోయే అవకాశం ఉంది కావున రైతులు తప్పనిసరిగా అవసరం మేరకు మాత్రమే ఎరువులు మరియు యూరియా వేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి ఎన్ కవిత మాట్లాడుతూ వరి వేసిన ప్రతి రైతు మీ గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ఈ పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపల్లి వి ఏ ఏ ప్రవీణ్ , మండల విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు మరియు రైతులు హాజరైనారు.

# అనధికార లేఔట్ లపై ప్రజలకు అవగాహన కల్పించండి

## కమిషనర్ వై.ఓ.నందన్

**నెల్లూరు, కార్పోరేషన్,మేజర్ న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అనధికార లేఔట్లను గుర్తించి వాటిపై ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని టౌన్ ప్లానింగ్ అధికారులు, సచివాలయ వార్డు ప్రణాళిక కార్యదర్శులను కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. కార్పొరేషన్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం, వార్డు సచివాలయ ప్రణాళిక కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లేఅవుట్ రెగ్యులైజేషన్ పథకంపై భూమి యజమానులకు అవగాహన పెంచి, పథకం అమలును వేగవంతం చేయాలని ఆదేశించారు. లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్.ఆర్.ఎస్) అమలుకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని, అప్లికేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న ఎల్.ఆర్.ఎస్ ప్యాట్రన్స్, అప్లికేషన్ లను 'డైరెక్టర్ టౌన్, కంట్రీ ప్లానింగ్' వారి నిర్దేశాల మేరకు సమీక్షించి పూర్తి చేయాలని ఆదేశించారు. అనుమతులు లేని కట్టడాల నిర్మాణాన్ని తొలిదశలో



నే గుర్తించి అడ్డుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు. అదేవిధంగా భవన నిర్మాణ సామగ్రి, పాత భవనాలను కూల్చిన శిధిలాలు వీధులు, రోడ్లను ఆక్ర మించుకుని ప్రజలకు అసౌకర్యం కలగకుండా పర్యవేక్షించాలని సూచించారు. రోడ్లపై అక్రమంగా భవన నిర్మాణ సామాగ్రి కనిపిస్తే నోటీసులు జారీచేసి అపరాధ రుసుము వసూలు చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావే శంలో నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం సిటీ ప్లానర్ హిమబిందు, అధికారులు, వార్డు సచివాలయ ప్రణాళిక కార్యదర్శులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులు విలువైన సూచనలను అందించండి



## ఈ.ఆర్.ఓ వై.ఓ నందన్

**నెల్లూరు, కార్పోరేషన్, మేజర్ న్యూస్ :** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నగర నియోజకవర్గం 117 పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి విలువైన సూచనలను ఆహ్వానిస్తున్నామని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వై.ఓ నందన్ తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ.ఆర్.ఓ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించి వివిధ అంశాలపై తగు చర్యలు తీసుకోవడానికి సమావేశం నిర్వహించినట్లు తెలియజేశారు. ఎస్ ఎస్ ఆర్ 2025 ఎలక్టోరల్ రోల్ సవరణలపై చర్చలు జరిపేందుకు ఎన్నికల సంఘం చట్టపరమైన, అధికారుల జవాబుదారీతనానికి కట్టుబడి ఉందని వివరించారు. ఎస్ ఎస్ ఆర్ 2025కి సంబంధించి పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై పరిష్కారం అందించామని తెలిపారు.

ఓటరు జాబితాలో ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే క్రమంలో, ఒకే పోలింగ్ బూత్ పరిధిలోఉండేలా చూడాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరారు. ఈ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నుంచి సి.హెచ్ ధనుంజయ్, సుధాకర్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, తెలుగుదేశం పార్టీ నుంచి ఎద్దు మహేష్, భారతీయ జనతా పార్టీ నుంచి హర్ష వర్ధన్, బహుజన సమాజ్ పార్టీ నుంచి సాయి రామ్, 117-నెల్లూరు నగర అసెంబ్లీ నియోజ కవర్గ నెల్లూరు అర్బన్ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఆనంద్,సూపరెంటెండెండ్ పద్మావతి, నెల్లూరు నగర పాలక సంస్థ ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# దేవరపాలెం గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమం






**నెల్లూరు రూరల్ (మేజర్ న్యూస్):** నెల్లూరు రూరల్ మండలంలోని దేవరపాలెం గ్రామంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ....రెవెన్యూ సమస్యలు లేని నియోజకవర్గంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో రెవెన్యూ సమస్యలకు పరిష్కార మార్గం చూపడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రజలు ఏవైనా సమస్యలకు ఈ రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో అధికారులకు తెలియజేస్తే వెంటనే పరిష్కార మార్గం ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇంచార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ జలదంకి సుధాకర్, జడ్పీ కో- ఆప్షన్ మెంబర్ అల్లాబక్షు, మండల కో ఆప్షన్ మెంబర్ మీరా మోహిద్దీన్, టిడిపి నాయకులు కుర్రా పద్మాకర్ రెడ్డి, వేమిరెడ్డి నారాయణరెడ్డి, తాడిపర్తి బాబు, కుర్రా శ్రీనివాసులు రెడ్డి, నాతా వెంకటేశ్వర్లు, తాడిపర్తి వెంకటేష్ , డిప్యూటీ తహసీల్దార్ నాజర్, ఆర్.ఐ. శివ, వీఆర్వో ముని బాబు పాల్గొన్నారు.

## గంధపు నలుగు లో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!


**కలిగిరి వింజమూరు మేజర్ న్యూస్ :** కలిగిరి మండలం పాపన ముసలిపాలెం గ్రామంలో వీరం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి దొరసానమ్మ దంపతుల పుత్రిక మౌనిక గంధపు నలుగు కార్య క్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకార్ల సురేష్ హాజరయ్యారుపెళ్లి కుమార్తె మౌనిక ను మంగళాక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, రావుల కొల్లు సర్పంచ్ పీవీ నాయుడు, కాకి మహేష్, వెంకట సుబ్బయ్య, బంధుమిత్రులు



తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల పంపిణీ

**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలోని చుంచులూరు ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం జరిగిన పదవ తరగతి ఫలితాల్లో మొదటి ఐదు స్థానాలు సాధించిన లహరి, సమీరా, చరణ్,కీర్తి, శృతి లకు గ్రామానికి చెందిన కీ.శే.వేమన ఓబయ్య,జయ రత్నమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు శ్యాంప్రసాద్, సురేష్, కృష్ణ కిషోర్ లు వరుసగా పది వేలు, ఎనిమిది వేలు,ఆరు వేలు,ఐదు వేలు,నాలుగు వేలు వంతున నగదు ప్రోత్సాహక బహుమతులు మంగళవారం పంపిణీ చేశారు.విద్యార్థులకు రుచికరమైన విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ మాట్లాడు తూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు,వారిలో పోటీ తత్వం పెంచేందుకు దాతలు ముందుకు వచ్చి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమం లో విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్యనారాయణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కలిశెట్టి వెంకట రమణయ్య, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ రమణయ్య, గ్రామానికి చెందిన తంగేడుపల్లి సుబ్బయ్య, ఉపాధ్యాయులు వెంకటరమణయ్య, పెంచల రావు, బాలాజీ, తిరుపాలు, రహీమ,కలిశెట్టి రాజేంద్ర కుమార్, సునీత, యలగాల శ్రీనివాసులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమ్మె విరమణ



**నెల్లూరు, కార్పోరేషన్, మేజర్ న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో గత 14 రోజులుగా మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెను పట్టణ పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ హామీ మేరకు విరమించినట్లు కమిషనర్ వై.ఓ నందన్ ప్రకటించారు. కార్పొరేషన్ కార్యాలయంలో రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కమిషనర్ నందన్ ల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులతో మంగళవారం చర్చలు జరిపారు. ముఖ్యంగా కార్మికుల డిమాండ్లలో ప్రధాన అంశంగా ఉన్న తొమ్మిదవ డివిజన్లో కాంట్రాక్టు విధానం అమలుపై మంత్రి నారాయణ స్పష్టత ఇవ్వడంతో కార్మికులు సమ్మెను నిరవధికంగా విరమించినట్లు కమిషనర్ వెల్లడించారు. పైలెట్ ప్రాజెక్టు నిర్వహణ కోసం చేపట్టిన కాంట్రాక్టు విధానాన్ని పూర్తిస్థాయిలో రద్దుచేసి నూతన విధి విధానాలపై పునరాలోచిం చేందుకు త్వరలో మంత్రి నారాయణతో కార్మిక సంఘాల నాయకులు భేటీ కానున్నారని తెలిపారు. రూరల్ శాసనసభ్యులు కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, వారి ప్రయోజనాల కోసం కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. మున్సిపల్ కార్మికుల ఉద్యోగ విరమణ అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించే అంశాన్ని మంత్రి నారాయణ దృష్టికి తీసుకువెళ్లి, కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భద్రతను కలిగిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య నిర్వహణ పనుల కోసం కార్మికులంతా వెంటనే తిరిగి విధుల్లో పాల్గొనాలని కమిషనర్, ఎమ్మెల్యేలు కోరారు. ఈ చర్చలలో మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులు మూలం రమేష్, మాదాల వెంకటేశ్వర్లు, కత్తి శ్రీనివాసులు, పెంచల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకుయువత దూరంగా ఉండండి.

**ఉదయగిరి, మేజర్ న్యూస్ :** యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తుకు బంగారు. బాటలు వేసుకోవాలని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నషా ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మేకపాటి రాజమోహన్రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలను అలవాటు చేసుకొని జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. తల్లిదండ్రుల నమ్మకాలను వమ్ము చేయకుండా ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. మత్తు పదార్థాలను ఎవరైనా సేవించినా, విక్రయించినా సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.నారాయణస్వామి, వైస్ ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# 'సుపరిపాలనలో తొలి అడుగు' వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ





**కలువాయి, మేజర్‌న్యూస్ :** మండలంలోని మాదనగారిపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ పర్యటించారు. స్థానిక టీడీపీ, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి గడప తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే రైతులకు, విద్యార్థులకు, భవన కార్మికులకు, ఎంతో మందికి ఉపయోగపడే విధంగా సంక్షేమాలు అందిస్తున్నారని, పెన్షన్ పెంపు, దీపం పథకం, తల్లికి వందనం ఎంతో మంది పిల్లలకి ఎంతో అవసరంగా మారిందని, ఇంట్లో ప్రతి బిడ్డకి వెయ్యటం చాలా సంతోషమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల స్థానిక సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి. సంక్షేమ పథకాల గురించి ఆయన ప్రజలకు వివరించారు. అమలు తీరుపై ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వం లో 450 ఎకరాల పేదల భూమిని రిసర్వేలో ప్రభుత్వ భూములుగా చూపించారు అని రైతులు వాపోయారు. వారికి కచ్చితంగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే నెలలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందిచడంతో పాటు ఆగస్ట్ 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించబోతున్నట్టు వెల్లడించారు. భావితరాల బంగారు భవిషత్తు కోసం విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డొక్కా సీతమ్మ మధ్యాన భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనం అందిస్తున్నారన్నారు. గ్రామీణ సమస్యలపై నాయకులు, అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. అనంతరం నూతన గోకులం షెడ్డును ప్రారంభించారు. కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గం పరిశీలకులు జన్ని రమణయ్య, నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్రంలో సుపరిపాలన



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** సూపర్ సిక్స్ పథకాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మంగళవారం వరికుంటపాడు మండలంలోని జడదేవి గ్రామ పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మండల కన్వీనర్ మండల కన్వీనర్ చంద్రా మధుసూదన్ రావు ఆధ్వర్యంలో, యూనిట్ ఇన్చార్జ్ గుర్రం గోపి సారధ్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ముందుగా గ్రామ నాయకులు, మండల నాయకులు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం గ్రామంలో శ్రీశ్రీశ్రీ గంగమ్మ గుడి ప్రాంగణంలోనీ వసతి సముదాయాన్ని ఉదయగిరి ఎమ్మెల్యే కాకార్ల సురేష్ ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గంగమ్మ తల్లి ఆలయంలో అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి, నిలువెత్తు రూపం నారా చంద్రబాబు నాయుడుని అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, విద్యా శాఖలో నూతన వరవడి సృష్టిస్తూ, తల్లికి వందనం పథకాన్ని అద్భుతంగా అమలు చేశారని తెలిపారు. ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి 13000 రూపాయలు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీ దే నని తెలిపారు. దీపం కనెక్షన్ ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదిలో మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఆగస్టు నుండి మరికొన్ని పథకాలు అమలులోకి వస్తాయన్నారు. ముఖ్యంగా అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ఏ గడపకు వెళ్ళిన మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ అన్ని పథకాలు అందుతున్నాయని చంద్రన్న అద్భుత పాలన అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్ యాదవ్, భూత్ ఇంచార్జ్ పొద మాధవ మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, క్లస్టర్ ఇంచార్జ్ పోక మహేష్, కామేపల్లి శ్రీను, ఏనుగంటి చిన్న కొండయ్య, పావులూరి నరసింహులు, కోటేశ్వరరావు, బ్రహ్మానాయుడు, యాదగిరి మహేంద్ర కృష్ణ, ఆంద్రా బాల గురువరెడ్డి, కామేపల్లి వెంకటరత్నం, మాలకొండ రాయుడు,నూనె ప్రసాద్, లాబాను, ఆరోను, శాంతమ్మ, అరుణమ్మ, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## దత్తత తీసుకున్నందుకు ఆత్మీయ సన్మానం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తమ గ్రామాన్ని దత్తత తీసుకున్నందుకు జెమినీ ఫ్యాక్టరీ అధికారులను బ్రహ్మ దేవి గ్రామపంచాయతీ వరకవిపూడి రోడ్డు సెంటర్ కట్టకింద గిరిజన కాలనీ కుటుంబాలు సన్మానించినాయి. మంగళవారం ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కొత్తపల్లి రమేష్ కుమార్ సమక్షంలో చేశారు. శాలువాలు కప్పి పూలమాలలు వేసి అభిమానం చూపుతూ సన్మానించారు. గిరిజన కుటుంబాల ఆప్యాయత ఆదరణ పట్ల ఫ్యాక్టరీ అధికారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సూచన మేరకు దత్తత ప్రక్రియలో అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులందరికీ ప్రివెంటివ్ మెడిసిన్ పంపిణీ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** లేగుంటపాడులోని జిల్లాపరిషత్ హైస్కూలులో వెక్టార్ బార్ణ్ (దోమల వంటి వాటి వల్ల) వ్యాధుల గురించి ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా, మెదడు వాపు వంటి వ్యాధులు ఎలా వ్యాప్తి చెందుతాయో, రాకుండా.. వచ్చాక ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో.. ఇనమడుగు హెూమియో వైద్యులు కరుణాకర్ వివరించారు. అలాగే డెంగ్యూ, చికున్ గున్యా రాకుండా నిరోధించేందుకు వాడే ప్రివెంటివ్ మెడిసిన్ విద్యార్థులందరికీ, స్టాఫ్‌కు పంచి పెట్టారు.

## నర్సరీలను పరిశీలించిన స్క్వాడ్, సబ్ డీఎఫ్‌వోలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని శకునాలపల్లి సోషల్ ఫారెస్టు, దుర్గంపల్లి నర్సరీలను మంగళవారం గుంటూరు స్క్వాడ్ డీఎఫ్వో వేణుగోపాల్, కావలి సబ్ డీఎఫ్వో శ్రీకాంత్ రెడ్డిలు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మొక్కల పెంపకానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మొక్కలకు క్రమం తప్పకుండా నీటి తడులను అందించాలన్నారు. మొక్కలు అవసరమైన వారికి పంపిణీ చేయాలన్నారు. అనంతరం స్థానిక దిలావర్‌బాయివీధిలో గల చెక్కనగిషీ కేంద్రాన్ని పరిశీలించారు. మహిళా కళాకారులు తయారు చేసి చెక్కనగిషీ వస్తువులను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో రేంజ్ అధికారులు బీఎస్ కుమార రాజా, శివరాంకృష్ణ డీఆర్వో ప్రత్యూష ఎఫ్ఎస్ఎవోలు శ్రీరాములు, చినవెంకటయ్య, ఎస్టీవోలు లక్ష్మీప్రసన్న, బత్తల వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆఫీసులో తాగునీటికి ఇబ్బంది




**కావలి మేజర్‌న్యూస్:** కావలి పట్టణంలో ఎండాకాలంలో ప్రతి ప్రభుత్వ ఆఫీసులో ఎదురుగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. అవి పేపర్లకే పరిమితమై చివరి దాకా సాగకపోవడం విశేషం. పేరుకు మాత్రమే చలివేంద్రలు అక్కడైతే నీరు ఉండదు. ఇది కావలి చలివేంద్రల పరిస్థితి కావలి రూరల్ ప్రాంతాల నుంచి అనునిత్యం అనేక పనులు మీద ప్రభుత్వ కార్యాలయాలకు వస్తుంటారు. వారికి కావలసిన కనీస వసతులు మరుగుదొడ్లు కానీ, తాగునీరు కానీ లేకపోవడం కావలి పట్టణంలో పలు విమర్శలకు తావిస్తుంది. కావలి పట్టణంలోని ఒక్క తహసిల్దార్ కార్యాలయంలో మాత్రమే తాగునీరు నిరంతరం అందించడం విశేషం. అలాగే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలకు సిబ్బందికి అందుబాటులో తాగునీరు ఉంచాలని ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు కోరుతున్నాయి. పేరుకు మాత్రమే పరిమితం కాకుండా అవి కొనసాగించేందుకు ప్రయత్నం చేయాలని కోరారు.

## వేదగిరిపై గరుత్మంతునికి అభిషేకం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండపై వేంచేసియున్న వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు మంగళవారం గరుడ పంచమి సందర్భంగా ఉదయం గరుత్మంతునికి అభిషేకం, సాయంత్రం గరుడ సేవ గిరి ప్రదక్షిణ కార్యక్రమాలు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. అభిషేకం నకు ఉభయ కర్తలుగా దేవర పాలెం వాస్తవ్యులు వేమిరెడ్డి హరికృష్ణా రెడ్డి కుటుంబ సభ్యులు, గిరి ప్రదక్షిణ ఉత్సవంనకు ఉభయకర్తలుగా నెల్లూరు వాస్తవ్యులు మాదాల జగదీష్ ప్రసన్న దంపతులు వ్యవహరించగా, పైకార్యక్రమాలలో అర్చక సిబ్బంది, భక్తులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# సక్రమంగా సర్వే జరపాలి.. ప్రజలకు ప్రయోజనం కల్గించాలి





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో నివాసాల సర్వేను సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు ప్రయోజనం కల్పించాలని ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి కోరారు. మంగళవారం ఆత్మకూరులోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నాలుగు మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, సర్వేయర్లకు శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక ఎంపిడివో పి.రఫీఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా.. ఎంపిపి వేణుగోపాల్‌రెడ్డి ప్రారంభించి ప్రసంగించారు. ప్రభుత్వం "స్వమిత్వ" కార్యక్రమం రూపొందించి గ్రామాల్లో ప్రజలు నివాసాలుండే అన్ని ఇళ్ళను సమగ్రంగా సర్వే చేయాలని నిర్ణయించి ఈ మేరకు డివిజన్ స్థాయిలో శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించగా, ఆ మేరకు ఆత్మకూరులో తొలిరోజు ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, చేజర్ల మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, సర్వేయర్లకు శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి ప్రసంగిస్తూ నివాసాలపై వాటి యజమానులకు హక్కులు కల్పించేలా, సరైన కొలతలు నిర్ధారించేలా ప్రభుత్వం ఈ సర్వే కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు.

ఇళ్ళపై సర్వ హక్కులు నిర్ధారించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. లక్ష్యం మేరకు అందరూ తమవంతుగా సర్వేను సక్రమంగా సమగ్రంగా నిర్వహించాలని, ప్రజలకు ప్రయోజనకరంగా ఉండేలా చూడాలని కేతా సూచించారు. ప్రజా ప్రయోజనార్ధం ప్రభుత్వం ఈ కార్యక్ర మం రూపొందించి అందుకుగాను శిక్షణ కూడా ఇస్తుందని వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఎంపిడివో పి.రఫీఖాన్ ప్రసంగిస్తూ ప్రభుత్వం నివాసాలను సమగ్రంగా సర్వే నిర్వహించేలా నిర్ణయించి శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. శిక్షణ పొందినవారు ఆ నియమావళి ప్రకారం సర్వే నిర్వహించాలన్నారు. ఎలాంటి అశ్రద్ధ లేకుండా నిబంధనావళి ప్రకారం సర్వే నిర్వ హించి నివేదికలు రూపొందించాలని ఆయన సూచించారు. సర్వేలో, కొలతల విషయంలో ఎలాంటి తేడాలు లేకుండా చూడాలని రఫీఖాన్ కోరారు. కార్యక్రమంలో చేజర్ల ఎంపిడివో అమర్, డిప్యూటి ఎంపిడివోలు భువనేశ్వరి, మునిరత్నం, రామచంద్రయ్య, ఆత్మకూరు, ఏఎస్‌పేట, అనంతసాగరం, చేజర్ల మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ బిసి గురుకుల బాలికల పాఠశాలను మంగళవారం స్థానిక అర్బన్ పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా పరిశీలించారు. అక్కడి విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. డెంగ్యు మాసోత్సవాల్లో భాగంగా ఆమె పాఠశాలను పరిశీలించారు. తొలుత ఆమె పాఠశాల పరిసరాలు, హాస్టల్, వంటగదిలను పరిశీలించి వంటకాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థినిలకు వైద్యపరిక్షలు నిర్వహించారు. కీటకజనిత వ్యాధుల పట్ల ఆమె అవగాహన కల్పించారు. విద్యార్థినిలు డెంగ్యు, చికెన్‌గున్యా, మలేరియా, ఫైలేరియా, మెదడువాపు తదితర వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఈవ్యాధుల లక్షణాలను, అలాంటి లక్షణాలుంటే చేయించుకోవాల్సిన వైద్యపరిక్షలు, నిర్ధారణ అయితే పొందాల్సిన వైద్యసేవలు తదితరాలను గురించి డాక్టర్ అస్మా వివరించారు. పాఠశాల, హాస్టల్ ఆవరణలో, గదుల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అందరూ వ్యక్తిగత, పరిసరాలపరిశుభ్రత పాటించాలని, దోమల నివారణా చర్యలు తీసుకోవాలని, దోమలుత్పత్తి లేకుండా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారిణి సూచించారు. ఆరోగ్యం, వ్యాధులు, వైద్యం తదితర అంశాలను గురించి ఆమె అవగాహన కల్పించారు. అందరూ శ్రద్ధాసక్తులతో క్రమశిక్షణతో విద్యాభ్యాసం గావించి ఉజ్వల భవిష్యత్తు పొందాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.రమ్యశ్రీ, ఎంపిహెచ్‌యివో సిద్ధం సుధాకర్, ఎంపిహెచ్‌ఏ(ఎం) జి.రవీంద్రారెడ్డి, ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు, విద్యార్థినిలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీహోల్డ్ భూములకు మోక్షం కల్గించాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం డిఫారం పట్టాలుగా ఇచ్చిన రైతులకు చెందిన భూములను శాశ్వతపట్టాలుగా (ఫ్రీహోల్డ్) మార్చుగా నేటి ప్రభుత్వం వాటి ప్రక్రియను నిలిపివేసిందని, దాంతో పలువురి ఆశలు అడియాశలై నిరుత్సాహంగా ఉన్నారు. ఆ ఫ్రీహోల్డ్ భూములకు మోక్షం కల్గించాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. 20సంవత్సరాలకు క్రితం ప్రభుత్వం డిఫారం పట్టాగా రైతులకు ఇచ్చిఉంటే అలాంటివారికి ఫ్రీహోల్డ్ అంటూ వైసిపి ప్రభుత్వం పలువురు రైతులకు ఫ్రీహోల్డ్ అంటూ సర్టిఫికేట్లు పంపిణీ చేశారు. ఈ సర్టిఫికేట్ ద్వారా ఆ భూములను విక్రయించుకోవచ్చని, రిజిస్టర్ చేసుకోవచ్చని నిర్ణయించారు. దాదాపు రెండేళ్ళకితం ఈ సర్టిఫికేట్లు ఇవ్వడంతోపాటు ఆన్‌లైన్‌లో ఆయా పొలాలకు సంబంధించి 2023లో ఫ్రీహోల్డ్ చేయబడిందని నమోదు చేశారు. కానీ తీరా చూస్తే ఈ నూతన ప్రభుత్వం ఫ్రీహోల్డ్ అంశాన్ని పెండింగ్‌లో ఉంచింది. దాంతో ఆ సర్టిఫికేట్లు పొందిన రైతులు తీవ్ర నిరాశకుగురై ఆవేదన చెందుతున్నారు. తమకు 20సంవత్సరాలకు ముందు ఇచ్చిన డిఫారం పట్టాలు శాశ్వత పట్టాలుగా మారనున్నాయని సంబరపడ్డ రైతులు దిగాలు చెంది ఉన్నారు. ప్రభుత్వం ఈవిషయమై పరిశీలించిన కొత్తగా ఇవ్వకున్నా ఇప్పటివరకు ఇచ్చిన ఫ్రీహోల్డ్ అంటూ సర్టిఫికేట్లు ఇచ్చివారికి చెల్లుబాటు అయ్యేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకొని న్యాయం చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.ఈ విధానంలో గత ప్రభుత్వం అనేకఅవకతవకలకు, అక్రమాలకు పాల్పడిందని, పలువురి డిఫారం భూములను స్వాహాచేశారని, తదితర కారణాలతో ఈ ప్రభుత్వం నిలిపివేసిందని చెబుతున్నారు. కానీ సక్రమంగా అర్హులకలిగి డిఫారం పట్టాలు పొంది గత ప్రభుత్వంలో ఫ్రీహోల్డ్ అని సర్టిఫికేట్లు ఇవ్వబడిన నిజమైన రైతులకు ఈనిబంధనలు వర్తింపజేయాలని కోరుతున్నారు. గతంలో ఇచ్చిన ఫ్రీహోల్డ్ సర్టిఫికేట్లుతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళితే ప్రభుత్వం నిలిపివేసిందని, ఈ భూములు రిజిస్ట్రేషన్ కాజాలవని చెబుతున్నారు. ఇటీవల ఈ విషయమై ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో ఓ సమావేశం నిర్వహించినా ఫ్రీహోల్డ్ భూములకు మోక్షం లభించలేదని పలువురు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా పాలకులు పరిశీలించి సక్రమంగా ఉన్న ఫ్రీహోల్డ్ పొందిన భూములు రిజిస్ట్రేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## నిబంధనల మేరకు మద్యం దుకాణాలుండేలా చూడాలి.. బెల్టుషాపులు నిరోధించాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో మద్యం దుకాణాలను నిబంధనలమేరకు నిర్వహించాలని, బెల్ట్‌షాపులు లేకుండా నిరోధించాలని ఆత్మకూరు పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, అను బంధ సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు వారు మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఒక వినతి పత్రం అందజేశారు. కొన్ని మద్యం దుకాణాలను పట్టణంలో నిబంధనలమేరకు ఏర్పాటు చేయలేద న్నారు. అధికారుల పర్యవేక్షణా లోపంతో ఎన్‌హెచ్ రోడ్డు ప్రక్కన, ప్రార్ధనా మందిరాలకు దగ్గర, మెయిన్ బజారులో ఏర్పాటు చేసి వ్యాపా రాలు సాగిస్తున్నారన్నారు. సెలవుదినాల్లో షాపుల నిర్వాహకులు బెల్ట్‌షా పులను విచ్చలవిడిగా నిర్వహిస్తుంటారన్నారు. ప్రతివార్డులో నిర్వహిస్తు న్నారని వారు పేర్కొన్నారు. మెయిన్ బజారులో బెల్ట్‌షాపుల వలన పాదచారులు, మహిళలు నడిచివెళ్ళలేని పరిస్థితి ఉందన్నారు. మద్యపాన ప్రియుల ఆగడాలతో జనాలు, ప్రధానంగా మహిళలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని వారా వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో సిపిఎం, అనుబంధ సంఘాల నాయకులు డేవిడ్‌రాజు, ఆత్మకూరు నాగయ్య, గుల్జార్ బేగమ్, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో జనసేన సభ్యత్వ కిట్లు పంపిణీ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడులో మంగళవారం జనసేన పార్టీ సభ్యత్వ కిట్లను ఆ పార్టీ మండల అధ్యక్షురాలు ఓరుగంటి ప్రమీల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రమీల మాట్లాడుతూ.. కార్యకర్తల సంక్షేమం కోసం జనసేన పార్టీ తీసుకుంటున్న చర్యలు దేశంలో ఎక్కడా మరే పార్టీ చేయలేదని తెలిపారు. క్రియాశీలక సభ్యత్వం పొందిన వారికి పార్టీ ఐడి కార్డు, ఐదు లక్షల రూపాయల బీమా పత్రం, జనసేన సిద్ధాంతాలు అందజేశారు. మారుమూల గ్రామాల్లో సైతం జనసేన పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. అలాగే జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. జనసేన పార్టీ అధినేత మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యకర్తలకు అండగా ఉంటూ రాష్ట్రంలో ముందుకు దూసుకెళ్తున్నారని తెలిపారు.

## కరటంపాడులో ఆధార్ క్యాంప్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం కరటంపాడులో మంగళవారం చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఆధార్ క్యాంప్‌ను నిర్వహించారు. అక్కడ గిరిజనచిన్నారులు పలువురు ఆధార్‌కార్డులు లేక స్కూలుకెళ్ళలేని పరిస్థితి ఉండడంతో పాటు పలువురు పెద్దలకు కూడా ఆధార్‌కార్డులు లేనందున రాష్ట్ర తెలుగుదేశం నాయకుడు, సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు దావా పెంచలరావు, సర్పంచ్ పూనుగుంట రేవతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జూగుంట కొండయ్యల సమిష్టిసహకారంతో ఈక్యాంప్ ఏర్పాటుచేశారు. వారు అక్కడే ఉండి చిన్నారులకు, పెద్దలకు ఆధార్ నమోదు చేయించారు. గిరిజనులకు ఆధార్ కార్డులు లేని విషయం వారు అధికారులతో మాట్లాడి ప్రత్యేకంగా శిబిరం ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో ఆరవేడు స్కూల్ హెడ్మాస్టర్ జి.శ్రీనివాసులు, టిడిపి నాయకులు నజీర్, జి.మస్తాన్ నాయుడు, పలువురు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్ నెల్లూరు పర్యటనకు ప్రతిష్ట బందోబస్తు

- ఆరు డ్రోన్లు, 40 సీసీ కెమెరాలతో నిఘా
- 30 పోలీస్ యాక్ట్ అమలు
- బైక్ ర్యాలీలు, రోడ్ షోలు నిషేధం
- నెల్లూరు జిల్లా ఇన్చార్జి ఎస్పీ ఏఆర్ దామోదర్




**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 31వ తేదీన నెల్లూరు జిల్లా పర్యటనకు విచ్చేయనున్న సందర్భంలో, భద్రతా పరంగా జడ్ ప్లస్ కేటగిరీ సెక్యూరిటీ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంచార్జి ఎస్పీ ఏఆర్. దామోదర్ మంగళవారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి జగన్ కు పూర్తి స్థాయి జడ్ ప్లస్ భద్రత కల్పిస్తున్నామని, హెలీప్యాడ్ అనుమతులు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు చెముడుగుంట హెలిప్యాడ్ వద్దకు చేరుకుని, అక్కడినుంచి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ని నెల్లూరు సెంట్రల్ జైల్లో ములాకత్ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం, నెల్లూరు టౌన్‌లోని మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి నివాసానికి వెళ్లి కలవనున్నట్లు పేర్కొన్నారు. ఈ పర్యటనలో ఎటువంటి ప్రజా సమావేశాలు నిర్వహించడం లేదని ఆర్గనైజర్లు స్పష్టం చేసినందున తగిన భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా ప్రజా సభలకు ఎటువంటి అనుమతి కోరలేదు, ఇవ్వలేదు. సెంట్రల్ జైలు హై రిస్ట్రిక్టెడ్ ఏరియా కావడంతో కేవలం అధికారిక అనుమతులు కలిగిన వారికే ప్రవేశం కల్పిస్తామని తెలిపారు. ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ప్రస్తుతం 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున ఊరేగింపులు, సభలు, బైక్ ర్యాలీలు, రోడ్‌షోలు నిర్వహించడానికి అనుమతులు ఇవ్వలేదని ఎస్పీ వివరించారు. రెచ్చగొట్టే నినాదాలు, బ్యానర్లు, ప్లకార్డులు వాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లాడ్జీలు, చెక్‌పోస్టులు, వాహనాల తనిఖీలు చేపడుతున్నట్టు తెలిపారు. అదేవిధంగా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు నాయకులు, ఆర్గనైజర్లు, ప్రజలు పోలీసులతో సమన్వయంగా వ్యవహరించాలని కోరారు.

ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటా మని ఆయన స్పష్టం చేశారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటులో భాగంగా ట్రాఫిక్ పరంగా అన్ని భద్రతా సెక్టార్‌లను కవర్ చేస్తున్నామని, రూట్ భద్రతను కూడా పటిష్టం చేసామన్నారు. పూర్తి స్థాయి యాక్సెస్ కంట్రోల్‌తో విధులు నిబద్ధతతో నిర్వర్తించాలని అధికారులకు ఈ సందర్భంగా ఇన్చార్జి ఎస్పి సూచించారు.

# జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను త్వరలోనే సీఎం చేతుల మీదుగా ప్రారంభం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** జువ్వలదిన్నె వద్ద ఏర్పాటు చేసిన ఫిషింగ్ హార్బర్‌ను త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర గనులు భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం జువ్వలదిన్నె హార్బర్‌ను సందర్శించి పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభ్యున్నతికి కృషి చేస్తున్నదని తెలిపారు. నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం అన్ని వసతులతో హార్బర్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. హార్బర్లు సముద్ర సంపదను హైజినిగా ఎగుమతి చేసే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని అదేవిధంగా హార్బర్లో ఒక చేపలు పట్టడమే కాకుండా వాల్యుయేషన్ కూడా చేసే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాల్యుయేషన్ ప్రక్రియలు అవసరమైన వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార భరోసా కింద వేట నిషేధి సమయం అయిన మార్చి 15 నుండి జూన్ 15 వరకు మత్స్యకారులకు భృతి కింద 20 వేల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా 50 సంవత్సరాలు పైబడిన వారికి పింఛన్ సదుపాయం కూడా ఉన్నది అన్నారు. ప్రధానమంత్రి మత్స్య సమృద్ధి యోజనపై అవగాహన కల్పించాలన్నారు. శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టు వద్ద ఉన్న ఫిషింగ్ హార్బర్‌కి ప్రత్యామ్నాయంగా జువ్వలదిన్నె వద్ద ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమన్నారు. 27 సంవత్సరాల కృషికి ఫలితం లభించనుందని తెలిపారు. కొల్లు రవీంద్ర మామతో మొదలై కొల్లు రవీంద్ర తోటి త్వరలో ప్రారంభింప చేసుకోవడం గొప్ప విషయం అన్నారు. కొలు రవీంద్ర గారి సహకారం చాలా గొప్పదని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. 990 మీటర్ల పడుగున హ్యాపీ ఏర్పాటు చేయడం జరిగిందని జెట్టీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుందని తద్వారా చాలామందికి ఉపాధి కూడా లభించనున్నదని ఆశాభావం వ్యక్తపరిచారు. 40 శాతం సబ్సిడీ కింద ఫిషింగ్ బోట్లను అందించనున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో తొలుత జువ్వలదిన్నె వద్ద కోటి 85 లక్షల 30 వేల రూపాయలతో ఆరు గ్రామాలకు కలిపి ఇంటింటికి కొల్లాయి ద్వారా మంచినీటి సరఫరా పథకానికి మంత్రి కొల్లు రవీంద్ర, శాసనమండలి సభ్యులు బీదర్ రవిచంద్ర, స్థానిక శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం అనంతరం నియోజకవర్గ మత్స్యకారులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు.

# జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్ర



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను మంగళవారం మంత్రి కొల్లు రవీంద్ర, స్థానిక ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మత్స్యకారులతో కలసి పరిశీలించారు. శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి 1.45 కోట్లతో జల్జీవన్ డ్రింకింగ్ వాటర్ స్కీంకు శంకుస్థాపన చేశారు. అనంతరం హార్బర్ల వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. టిడిపి ప్రభుత్వంలోని ఫిషింగ్ హార్బర్‌కు శంకుస్థాపన చేయడం జరిగిం దని తిరిగి టీడీపీ ప్రభుత్వంలోనే ప్రారంభించడం జరిగిందన్నారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అద్భుతంగా పని చేస్తున్నారని, ఇలాంటి నాయకుడు ప్రజలకు చాలా అవసరం అని తెలిపారు. అనంతరం కావలి నియోజకవర్గంలోని మత్స్యకారులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి మత్యకారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు అండగా నిలిచి అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. త్వరలోనే సబ్సిడీపై మత్స్యకారులకు వలలు, బోట్లు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల టిడిపి అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి, ఆదిశేషయ్య, ప్రసన్నకుమార్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సూర్య



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1, ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9000483583


# వైభవంగా హనుమజ్జయంతి అనంతర ఉత్సవ వేడుకలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు పట్టణంలో హనుమాన్ జయంతి అనంతర ఉత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. పట్టణంలోని మారుతీనగర్‌లో వెలసి ఉన్న ఆంజనేయస్వామికి మంగళవారం అభిషేకం, ఆకుపూజలు నిర్వహించారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. స్వామివారి పల్లకి సేవను బాణాసంచా వేడుకలతో, భాజా భజంత్రీలతో, రంగురంగుల విద్యుత్ దీపాలంకరణతో కనువిందు చేశాయి. హనుమజ్జయంతి అనంతరం వరుసగా 13 మంగళవారాలు ఉత్సవాలు నిర్వహించడం గత దశాబ్ద కాలంగా ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో గాండ్ల సంఘం ఆధ్వర్యంలో పదవ మంగళవార ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గాండ్ల సంఘం సంఘం ప్రతినిధులు ఈ ఉత్సవాలను పర్యవేక్షించారు.

## మర్రిపాడు దుకాణాల్లో తనిఖీలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్:** మర్రిపాడు మండలంలోని పలు గ్రామాలతో పాటుగా మండల కేంద్రమైన మర్రిపాడులో మంగళవారం కావలి డివిజన్ తూనికల కొలతల శాఖాధికారి మోషిన్ పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణదారుల వద్ద ఉన్నటువంటి సరుకులను పరిశీలించారు. అనంతరం నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్న దుకాణదారులకు అపరాధ రుసుములను విధించారు. ప్రజలకు నిత్యవసర సరుకులతో పాటుగా పలు వస్తువులను అధిక ధరలకు అమ్మినట్లయితే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ అధికారులు మండలంలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిసిన పలు దుకాణదారులు దుకాణాలను మూసివేశారు.